కర్నూలు | నంద్యాల
వార్త
12 అక్టోబర్ 2025 ఆదివారం పేజీలు 4

## జీఎస్టీ మహాసభను.. జయప్రదం చేయండి

**: టిడిపి బిజెపి జనసేన నాయకుల పిలుపు**

**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
ఈనెల 16వ తేదీన జరగనున్న జీఎస్టి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్క రెడ్డి బిజెపి అధ్యక్షులు రామ కృష్ణ జనసేన అధ్యక్షులు సురేష్ , కూడా చైర్మన్ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ ని తగ్గిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజానీకానికి వివరించాలని ప్రజలను చైతన్య పరచాలని ఈ బహిరంగ సభను కర్నూలుజిల్లాయందుముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేయడం మనందరి అదృష్టంగా భావించి ఈ బహిరంగ సభకు విచ్చేయు చున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కె పవన్ కళ్యాణ్ అఖండ స్వాగతం పలికి వారి కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయవలసినదిగా కోరుతూ 3 నుంచి ఐదు లక్షల వరకు జిల్లా నుండి జన సమీకరణ చేసి ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ముందుండి కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను బహిరంగ సభకు. తరలించి సభను విజయవంతం చేయడానికి కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు,



## ప్రధాని పర్యటన సమగ్ర షెడ్యూల్..

**కర్నూలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**



ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. భద్రతా దళాలు, ఇంటెలిజెన్స్ బృందాలు ఇప్పటికే కర్నూలు, ఓర్వకలు, సునిపెంట, శ్రీశైలం ప్రాంతాల్లో బందోబస్తు కట్టుదిట్టం చేశాయి.

ప్రధాని మోదీ ఉదయం 7.50 గంటలకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి, ఉదయం 10.20 గంటలకు ఓర్వకలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సునిపెంట చేరుకుంటారు. సునిపెంట హెలిప్యాడ్ వద్ద ప్రధాని హెలికాప్టర్ ఉదయం 11.10 గంటలకు ల్యాండ్ అయ్యే అవకాశం ఉంది. అనంతరం ఆయన రోడ్డుమార్గం ద్వారా శ్రీశైలం వెళ్లి, ఉదయం 11.45 గంటలకు శ్రీశైలం దేవస్థానంలో శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవార్ల దర్శనం చేసుకోనున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.40 గంటలకు సునిపెంటకు తిరిగి వచ్చి, హెలికాప్టర్ ద్వారా కర్నూలు శివార్లలోని నన్నూరు గ్రామ సమీపంలోని ప్రజా సభ స్థలానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు రాగం మయూరి రిసోర్స్ లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో ప్రధానమంత్రి ప్రజా సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర పథకాల అమలు, ప్రాజెక్టుల పురోగతిపై ప్రధాని తన ప్రసంగంలో వివరించే అవకాశం ఉంది. తరువాత ప్రధాని సాయంత్రం 4.00 గంటలకు హెలికాప్టర్ ద్వారా ఓర్వకలు ఎయిర్‌పోర్ట్ చేరుకుని, అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# ప్రతిష్టాత్మకంగా.. ప్రధాని పర్యటన..!

**: సమిష్టి కృషితో విజయవంతం చేయాలి..మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్**



**నంద్యాల,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన ప్రధాన మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో సభా ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఎఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు..సమీక్షలో ఐఎఎస్ అధికారులు,రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ప్రధాని వస్తున్న క్రమంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మన కుటుంబంలో జరుగుతున్న ఒక కార్యక్రమంగా భావించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.. రాబోయే 3 4 రోజులు రాత్రి, పగలు కష్టపడి పని చేస్తేనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమన్నారు. దూర ప్రాంతాల నుండి సభకు వచ్చేవారికి ఆహార ఏర్పాట్లపై దృష్టి పెట్టాలన్నారు.ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏ వాహనం ఎక్కడికి వెళ్లాలనే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. స్థానికంగా టోల్ గేట్స్ వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే





అవకాశం ఉన్న నేపథ్యంలో ఒక రోజు పాటు టోల్ ఫీజు లేకుండా ఫ్రీగా ఓపెన్ చేయాలని మంత్రి సూచించారు..

రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సాధారణ ప్రజానీకం కూడా వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాని పర్యటన ను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని తెలిపారు.

ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఎఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు... శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం మధ్యాహ్నం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని తెలిపారు. సభకు 3 లక్షల మంది ప్రజలు రానున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సభకు హాజరు అయ్యే ప్రతి ఒకరు ఖచ్చితంగా 12 గంటలకు సభలో ఉండాలన్నారు.. ప్రజలను బస్సులో తీసుకొని 12 గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు.. అదే విధంగా వారికి భోజనం ఇచ్చి బస్సు ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు.. పార్కింగ్ కి సంబంధించి 350 ఎకరాలలో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.... వివిఐపి పార్కింగ్ కి సంబంధించి అదనంగా 40 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా అవసరమైనన్ని అగ్ని మాపక వాహనాలను ఎక్కువగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. మెడికల్ పరంగా 10 బెడెడ్ ఆసుపత్రులను, 20 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.. సెక్యూరిటీ పరంగా 250 సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తారన్నారు.. అందుకు సంబంధించిన హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ స్టేట్ ఫైబర్, జియో, ఎయిర్టెల్ వారు చూసుకోవాలన్నారు..అదే విధంగా...

• వివరాలు 2లో

## జిల్లా అభివృద్ధికి.. కృషి చేస్తా

**: బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**



**కర్నూలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టి లో ఉంచుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. ఆర్థిక శాఖలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేసిన నూరుల్ కమర్ శనివారం ఉదయం 10.40 గంటలకు కర్నూలు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తదనంతరం జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలతో నూరుల్ కమర్‌ను అభినందించారు.



## గ్యాస్ లీక్ ప్రమాదంలో..
## కోలుకోలేక ముగ్గురు మృతి..!

- ఎస్.బోయినపల్లిలో విషాదం.. ఒకే కుటుంబంలో ముగ్గురు మృత్యువాత...
- రెండు రోజుల వ్యవధిలో భర్త నాగరాజు,చిన్నకుమారుడు చరణ్,భార్య సువర్ణ మృతి..
- ఎస్.బోయినపల్లిలో అలముకున్న విషాదఛాయలు.. మిన్నంటిన బంధువుల రోదనలు
- భర్త,చిన్నకుమారుడు అంత్యక్రియలు పూర్తయ్యేలోగా ప్రాణాలు వదిలిన భార్య సువర్ణ..



**వెల్దుర్తి,అక్టోబర్10,ప్రభాతవార్త :**
మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో అక్టోబర్5న ఆదివారం అర్ధరాత్రి గ్యాస్ లీకైన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కాలిన గాయాలపాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.అయితే నిన్నటి దినం శుక్రవారం కుటుంబ పెద్ద బండనాగరాజు(40) కోలుకోలేక మరణిస్తే,అదే రోజు రాత్రి అతని చిన్నకుమారుడు చరణ్(3)తుదిశ్వాస విడిచాడు.ఇక శనివారం రోజు 5నెలల గర్భిణీగా ఉన్న అతని భార్య బండ సువర్ణకు అబార్షన్ అయి కడుపులో ఉన్న ఆడ శిశువు గర్భంలోనే కన్నుమూసింది.ఆ మాతృమూర్తికి ఓ వైపు భర్త,చిన్నకుమారుడు కోలుకోలేక మృతిచెందడం తన కడపులోని ఆడ శిశువు చనిపోవడంతో తేరుకోలేని ఆమె సైతం కన్నుమూసింది.మృతుడు బండ నాగరాజు సోదరుడు,బంధువులు పోస్టుమార్టం అనంతరం నాగరాజు, చరణ్‌ల మృతదేహాలు గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు చేస్తుండగా కర్నూలు ఆసుపత్రిలో బండ సువర్ణ(32) కోలుకోలేక చనిపోయినట్లు తెలియడంతో బంధువుల రోదనలతో ఆ ప్రాంతమంతా విలవిలలాడింది.వీరి మరణవార్త విన్న గ్రామపెద్దలు ,సొసైటీ మాజీ అధ్యక్షులు నర్సింగ్ కాంతారెడ్డి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉన్న చిన్నారి బండ అనిల్‌కు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.వారం రోజుల్లోనే ఒకే కుటుంబంలో ఇలా ఒకరి తర్వాత ఒకరు చనిపోవడంతో ఎస్.బోయినపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## బాద్యతలు చేపట్టిన.. జేసి కొల్లబత్తుల కార్తీక్

**నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల కలెక్టరేట్ కార్యాలయం నూతన జేసిగా కొల్లబత్తు కార్తీక్ శనివారము బాద్యతలు చేపట్టారు. ఉదయం కలెక్టరేట్ చాంబరులో అదికారులు, సిబ్బంది సమక్షంలో అయన బాద్యతలు చేపట్టారు.సిబ్బంది అయనకు పుష్పగుచ్చము అందించి శుబాకాంక్షలు తెలిపారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపరిస్కారానికి ప్రదాన్యతిస్తూ జిల్లాపరిపాలనలో సమర్థత పారదర్శకతను బలోపేతము చేసేదిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారులు నంద్యాత తమశీలుదారు సత్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి ఇద్దరు లేక ముగ్గురు.. మంచం మీదనే..!

: కీళ్ల నొప్పులు, తలనొప్పితో బాధ
: నెల రోజుల నుండి ఇదే పరిస్థితి
: పట్టించుకోని వైద్యఅరోగ్యశాఖ
: మూడు నెలలుగా వర్షాలు..
: ఎక్కడ చూసినా అపరిశుబ్రత
: ఏ వైద్యశాలలో చూసినా బిజినవేముల గ్రామస్తులు

**కోవెలకుంట్ల, అక్టోబరు 11,ప్రభాతవార్త**
అ గ్రామంలో ఎవరిని కదలించిన నొప్పులు, జ్వరాలే అంటు రోదిస్తున్నరు. రెండు నెలల నుండి గ్రామాన్ని విషజ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. దాదావు 500కుటుంబాలు ఉన్న గ్రామంలో 80శాతము వరకు ఈ చికెన్‌గున్యా వ్యాదితో బాధపడుతున్నారు. అ గ్రామంల కోవెలకుంట్ల కేవలం కూత వేటు దూరములో ఉన్నబిజినవేముల.కోవెలకుంట్ల మండలంలోని



బిజినవేముల గ్రామంలో చికెన్ గున్యా వ్యాధితో జనం బీతిల్లుతున్నారు. అక్కడ ఏ ఇంట్లో చూసిన ఈ నొప్పులు, తలబారముతో బాదపడుతనే ఉన్నారు.దీనితో అసుపత్రికి వెల్లి వేలాదు రూపాయలు ఖర్చు చేసుకోవడము తప్ప నయం అయిన దాఖనాలు కనిపించడము లేదు. కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న ప్రవేటు, ప్రభుత్వం వైద్యశాల్లో ఉన్న ఓపిని చూస్తే నిత్యము బిజినవేముల గ్రామానికి చెందిన చికెన్‌గున్యా రోగుల సంఖ్య అధికముగా ఉంటుంది. పేద కుటుంబాలకు చెందినన వారు ప్రభుత్వం అసుపత్రికి వెల్లి చికిత్స పొందడము రెండు మూడు రోజులకు తిరగి వ్యాదితో బాదపడతునే మంచానికి పరిమితము అవుతున్నారు. ప్రతి ఇంటిల్లో ఇద్దరు లేక ముగ్గరు మంచాపికి పరిమితము అయ్యారు అంటున్నారు. ఈ చికెన్ గున్య వ్యాది చాలా భయంకరమైనదని మనిషిని మృత్యువాతన పడదు కాని కీళ్ల నొప్పులతో మనుషులను క్రుంగ దీస్తుంది. యుక్తవయస్సు గల వారు అయితే ఒక విదముగా చికిత్స పొందిన మూడు నాల్గు రోజులు బాగానే ఉంటారు కాని తిరగి వారినికే వ్యాది బారీగా పడి మంచాన పడుతున్నారు. ఇక వృద్దుల విషయానికి వస్తే ఈ వ్యదితో నిత్యము నరకము చూస్తున్నారు. దీనికి అసరాగా చేసుకుని ప్రవేటు అసుపత్రులు దోచుకుంటున్నారు. సెలెన్ అంటు సూదిమందులు అలాగే రోగి ఒకటి రెండు రోజులు అక్కడే ఉంటు మంచానికి బెడ్‌కు కూడా డబ్బులు వసూలు చేస్తు నీలువు దోపిడి చేస్తున్నారని బాదితులు వాపోతున్నారు. ఈవిసయంపై కొందరు వైద్యాదికారులను ప్రబాతవార్త విచారించా ఈ వ్యాది దోమల వల్ల సోకుతుందని ముఖ్యంగా పరిశుబ్రత లేక పోతే ఈ వ్యాది ఎన్ని మందులు ఎన్ని సూదులు,సెలెన్ ఎక్కించకున్న రెండు



మూలు రోజుల వరకు ఏమి కనిపించదు మందుల పవర్‌తగ్గితే తిరిగి వ్యాది అరంభము అవుతుందని చెపు కోచ్చారు. నివారణ గురించి ప్రశ్నించగా గ్రామంలో దోమల నివారణ, అలాగేవీదులు శుబ్రము చేయడము మురిక గుంతలు లేకుండా చేయడము లాంటి చేసి లార్వా దశలో ఉన్న దోమలను నివారించాలని చెప్పారు. అయితే రెండు నెలల నుండి అక్కడ మనుషులు ఈ వ్యాదితో బాదపడుతున్న అదికారులు పట్టించుకోలేదుఅంటే ఎంత నిర్లక్ష్యమో ఇట్లే అర్థము అవుతుంది. దీనిపై జిల్లా కలెక్టరు అయిన స్పందించి బిజినవేముల గ్రామానికిచికెన్ గున్యా బారీ నుండి కాపాడాలని బాదితులు కోరుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనకు.. కట్టుదిట్టమైన భద్రత

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా నల్లమల్ల అటవీ ప్రాంతంలోని మహా పుణ్యక్షేత్రానికి రాష్ట్ర ప్రధాని రాక
: ఆంధ్రప్రదేశ్ డిజిపి ఐజి జిల్లా ఎస్పీ సారథ్యంలో భారీ బందోబసు
: హెలిపాడ్ లా పర్యవేక్షణలో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్
: ఈనెల 16న శ్రీశైలం రానున్న భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ



**ఆత్మకూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
దేశంలోని దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న సందర్భంగా దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో దేశ ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు భద్రత ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఆంధ్రప్రదేశ్ పోలీస్ సూపర్డెంట్ అధికారి డిజిపి రాయలసీమ రేంజ్ సూపరిండెంట్ డిఐజి,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామంజి నాయక్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను ఏర్పాట్లను చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే శనివారం శ్రీశైలంలో హెలిపాడ్ పర్యవేక్షణ రూట్ మ్యాప్ రాష్ట్రంలోనే ఐపీఎస్ అధికారులకు డిఎస్పి లకు అడిషనల్ ఎస్పీ లకు పోలీస్ సిబ్బందికు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. విధి నిర్వహణలో భారీ పోలీస్ బలగాల మధ్య నరేంద్ర మోడీ పర్యటనకు ఏర్పాట్లు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని



నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సుల కోసం వస్తున్న దేశ ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు పెద్దఎత్తున ప్రజానికం హాజరుకానున్నారు. ఇది వరకే దేశ మాజీ ఉపరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ లా పర్యటనలను ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ పర్యవేక్షణలో ఎంతోమంది ప్రముఖుల పర్యటనలు విజయవంతంగా కొనసాగించారు. శ్రీశైలానికి దర్శన భాగ్యం కోసం వస్తున్న దేశ ప్రధాని కి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చెయ్యనున్నారు



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కేఈ

**తుగ్గలి,అక్టోబరు 11,ప్రభాతవార్త:**
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సురేష్‌బాబు ఆధ్వర్యంలో రాయితీ శనగ విత్తనాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాజరయయ్యారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను ప్రభుత్వం నెరవేర్చడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హాయాంలో నిలిచిపోయిన సబ్సిడీ డ్రిప్ పరికరాలను కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 90శాతం సబ్సిడితో రైతుకు అందజేస్తుందన్నారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి వ్యవసాయశాఖ అధికారులు సూచనలు పాటించాలని, రైతులకు సబ్సిడితో ఇచ్చే శనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాటగేంద్ర, సర్పంచ్ రవి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకటరాముడుచౌదరి, వెంకటపతి, రైతు సంఘం నాయకుడు మనోహార్, తిమ్మయ్యచౌదరి, తుగ్గలిమాజీ వైస్ ఎంపిపి భాస్కర్, మాజీ ఎంపిపి గురుస్వామి, ఎద్దులదొడ్డి శ్రీనువాస్, సర్పంచు విజయ్, బీసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, జైరాముడు, లక్ష్మణస్వామి, రవి.పత్తికొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ తుగ్గలలి రంగ తదితరులు పాల్గొన్నారు.



# సిల్వర్ జూబ్లీ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక



**కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** సిల్వర్ జూబ్లి అంటే మేధావుల నిలయం. ఈసంస్థలో ఎందరో మహానుభావులు ఉద్భవించారని వారందరికి వందనాలని క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. శనివారం క్లస్టర్ యూనివరి శ్రిటి సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం కళాశాల ప్రిన్సిపాల్, క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించారు. ఈసవవేశానికి మేధావులైన పూర్వ విద్యార్థులతో పాటు వీసీ ఆచార్య వెంకటబసవరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వీసీ ఆచార్య వి వెంకట బసవరావు మాట్లాడుతూ సిల్వర్‌జూబ్లి కళాశాల విద్యార్థి అంటే అనాటి నుంచి నేటి వరకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని వారిలో కొందరు చీఫ్ సెక్రటరీలుగాను, మరికొందరు డిఐజిలుగా, ఎస్పీలుగా ఇతర ఉన్నత ఉదో ్యగాలు చేశారని సిల్వర్ జూబ్లి అంటే భవిష్యత్తుకు భయం లేదనే విధంగా ఈకళాశాల విద్యార్థులు చదువుకున్నారని రాష్ట్రంలోనే కాక ఉమ్మడి రాష్ట్రంలో ఒక ప్రత్యేక విద్యాలయంగా వెలుగొందింది అన్నారు. అదేవిధంగా 1972 నుండి నేటి వరకు కళాశాలలో చదివిన పూర్వ విదా ్యర్థులు 400 మంది మేధావులు పాల్గొనడం గర్వకారణ మన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కళాశాల విద్యార్థుల స్వాగతం, నృత్యంతో ప్రారంభ మైందన్నారు. సమ్మేళనానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్, క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజి స్ట్రార్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ సిల ్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని వారి తోడ్పాటుతో ఈ కళాశాలను మరింత అభివద్ధి చేస్తామని వారి సహాయ సహకారాలు కళాశాలకు ఎల్లవేళలా ఉంటాయని అకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రసిడెంట్ డా.రమణయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న కార్యక్రమాల నివేదికను సమర్పిస్తు పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల సర్వతోముఖా భివృద్ధిలో పెద్దన్న పాత్రను పోషిస్తు కళాశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. అనంతరం కళాశాలలో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించిన పూర్వ విద్యార్థులు వారి వారి అనుభవాలు కళాశాల విద్యార్థులకు సూచనలతో తెలిపారు. అనంతరం పూర్వవిద్యార్థుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరింపజేశాయి. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి




**ఆలూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి కనీస మద్దతు ధర కోసం ఈ నెల 13న కర్నూలులోని కర్షక భవన్లో ఉల్లి రైతుల జిల్లా సదస్సు ను నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హానుమంతు, మండల కార్యదర్శి ఈరన్న పిలుపు నిచ్చారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 45 వేల ఎకరాలలో ఉల్లిపంటను సాగు చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలో ఉల్లి పంట సాగుచేయడం జరిగిందన్నారు. ఉల్లికి కనీస మద్దతు ధర రూ.2500లు ఇవ్వాలని, ఉల్లి రైతులకు గ్రామాలలో షెడ్లు నిర్మించాలని, ఉల్లిని నిలువ బెట్టేందుకు మార్కెట్‌యార్డులో ఏపి గోడౌన్ పూర్తి చేయాలన్నారు. ఈ సదస్సు కు రైతు సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతారని కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# రోడ్డు ఏర్పాటు చేయాలని ఎస్‌డీపీఐ ధర్నా..!



**హొళగుంద, అక్టోబరు11, ప్రభాతవార్త;** హొళగుంద-ధణాపురం మార్గాన కొత్త రోడ్డు ఏర్పాటు చేయాలని ఎస్‌డీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదరి ్శ ఎన్.సుభాన్ డిమాండ్ చేశారు. శనివారం హొళగుంద-ధణాపురం రోడ్డు మార్గంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హొళగుంద-ధణాపురం వరకు 27 కి.మీ. రోడ్డు రెండు దశాబ్దాలుగా వేయకుండా ప్రభుత్వం, అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే అన్నివర్గాల ప్రజలు, రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మార్గలో రోడ్డు గుంతల మయంగా, అధ్వానంగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధులు, అధికారులు మారినా రోడ్డును పట్టంచుకునే వారే లేరన్నారు. నిత్యం అధ్వాన రహదారిలో ప్రయాణించే వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్, ఎంపీ వరకు సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రోడ్డు వేసేంతవరకు ధర్నాలు చేపడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ పార్టీ ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కె.సలాం, అల్లాబకాష్, కార్యదర్శి అబ్దుల్ రహమాన్, హఫీజ్, అస్లాం, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా.. ప్రధాని పర్యటన..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కంట్రోల్ రూమ్ లో ఉండే ఎల్ఈడి స్క్రీన్ లో రియల్ టైమ్ బ్రాడ్కాస్టింగ్ డిస్ప్లే జరగాలన్నారు... ఒక పార్కింగ్ స్థలంలో ప్రక్కన ఉన్న కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ , ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు.పార్కింగ్ ఏరియాలో ఫుడ్ కౌంటర్, మెడికల్ టీమ్, సౌండ్ సిస్టం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ నెంబర్ తో సైన్ బోర్డు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర రోడ్డు కండిషన్ చెక్ చేసుకోవాలని, అలాగే బారికేడింగ్ పక్కాగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. రేపటి లోపల బారి కెడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు..సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.కొన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ర్యాంప్ ఏర్పాట్లు చేయాలన్నారు.. రేపటి నుండి సభ ప్రాంగణం ఎస్.పి.జి వారి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు..ఎస్.పి.జి సెక్యూరిటీకి సహకరించాలన్నారు. రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దామన్నారు.. 2004వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఓర్వకల్లు వచ్చారని, 21 సంవత్సరాలు తర్వాత కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలన్నారు..సమావేశంలో ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్, విజయ సునీత, శివ్ నారాయణ్, డా.బి.నవ్య, గణేష్ కుమార్, గీతాంజలి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు



**గడివేముల, అక్టోబరు11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలను ఆర్ఎస్ఎస్ నాయకులు విజేయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రజలకు సేవ చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు, కార్యాచరణపై వారు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాయ మాటలు చెప్పి కన్న తల్లిని వదిలేసిన కన్న కొడుకులు



**ఆదోనిలీగల్, అక్టోబరు 11, ప్రభాతవార్త;** కన్న తల్లి వృద్ధురాలు కావడంతో కన్న కొడుకులు, కుమార్తె ప్రణాళిక ప్రకారం తల్లికి మాయ మాటలు చెప్పి రాయచూరు నుంచి ఆదోనికి తీసుకొచ్చి బజారులో రోడ్డులో వదిలేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఇరుగు, పొరుగు వారు ఆ వృద్ధురాలి పరిస్థితిని గమనించి పట్టణంలోని జీవనజ్యోతి అనాథ వృద్ధాశ్రమానికి వాహనంలో తరలించారు. వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన బేగారి లక్ష్మమ్మ(72) ఈమెకు ముగ్గురు కుఆరులు, ఒక కుమార్తె ఉందని వృద్ధురాలు తెలిపింది. మూడు రోజుల క్రితం కొడుకులు బసప్ప, రంగ, రమేష్‌లు కలిసి తల్లిని ఆదోని ఆసుపత్రికి వెళ్లి సూది వేయిస్తామని మాయ మాటలు చెప్పి తీసుకొచ్చారు. కానీ సూది లేదు... ఆసుపత్రి లేదట... ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ సమీపాన ఉన్న క్రిష్ణ గుడి ఎదురుగా మెడికల్ షాపు దగ్గర వదిలేసి వెళ్లారు. మెడికల్ షాపు దగ్గర ఆమె మూడు రాత్రులు, మూడు పగళ్లు గడిపింది. మెడికల్ షాపులో పనిచేసే వలి అనే వ్యక్తి ఆ వృద్ధురాలి పరిస్థితిని చూసి ఆదోని పట్టణంలోని జీవనజ్యోతి అనాథ ఆశ్రమానికి ఫోన్ చేశారు. నరసయ్య అనే హిందీ ఉపాధ్యాయుడు మానవత్వంతో ఆమెకు భోజన వతిని కల్పించి ఆశ్రమ నిర్వాహకుడు ఫిలిప్స్‌కు ఫోన్ చేసి వివరాలు వెల్లడించడంతో నిర్వాహకులు అంబులెన్స్‌లో వచ్చి ఆ వృద్ధురాలిని ఆశ్రమానికి తీసుకెళ్లారు. పేగు తెంచుకుని బాహ్య ప్రపంచంలోకి వచ్చిన కుమారులు, కుమార్తె సూరమ్మల కషాయి హృదయానికి ఈ సమాజం ఏం సమాధానం చెబుతుందో... మనమే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఏపీకి ఇచ్చిన హామీలను అమలు చేయడంలోప్రధాని విఫలం

**దేవనకొండ, అక్టోబరు11, ప్రభాతవార్త;**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘోరంగా విఫలమయ్యాడని, మోడీ కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తున్నట్లు సీపీఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు అన్నారు. శనివారం మండలకేంద్రమైన దేవనకొండలో వామపక్ష పార్టీల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాకను వామపక్ష పార్టీలు తీవ్రంగా వయతిరేకిస్తున్నా యన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని విధాలుగా రాష్ట్రం వెనుకబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆనాడు పార్లమెంటులో మాట్లాడి తిరుపతి సాక్షిగా హామీ ఇచ్చి నేడు వారిచ్చిన హామీని మర్చిపోయి ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదనడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో కూడా బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ఈనెల 16న కర్నూలు జిల్లాకు రాకముందే హామీలను అమలుచేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ప్రధాని పర్యటనను రద్దు చేసుకోవాలన్నారు. వామపక్ష పార్టీల నాయకులు యూసుఫ్‌బాషా, అశోక్, వీరాంజి, సూరి, భాస్కర్, రామంజి, నరేష్, పరమేష్ పాల్గొన్నారు.

# మద్దికెరలో అంతర్జాతీయ బాలికా దినోత్సవంపై అవగాహన



**మద్దికెర, అక్టోబరు11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆదర్శ బాలిక వసతి గృహంలో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్‌బాషా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహాలు, లింగ వివక్షత విడనాడాలని, బాలికలు, యువతులు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలికల హక్కులను కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. బాలికలు చదువులో రాణించాలని, చదువుతోను ఉజ్వల భవిష్యత్‌సాధ్యమని తెలియజేశారు. ఆఫీసర్ నిరంజన్‌బాబు, హాస్టల్ వార్డెన్ సుమలత, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ, ఆరోగ్య కార్యకర్త అంజలి, ఫాతిమా పాల్గొన్నారు.

# ఛలో విజయవాడ ధర్నాకు ఆదోని విద్యుత్ జేఏసీ పిలుపు



**ఆదోనిటౌన్, అక్టోబరు11, ప్రభాతవార్త;** విదుయత్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న ఛలో విజయవాడ మహాధర్నాను జయప్రదం చేయాలని ఆదోని జేఏసీ కన్వీనర్, చైర్మన్‌లు కె.టి.రుద్రప్ప, లక్ష్మన్నలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే తెలంగాణ తరహాలో రెగ్యులర్ చేయాలని, డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలన్నారు. ఎనర్జీ అసిస్టెంట్లను విద్యుత్ సంస్థలో విలీనం చేసి ఏపీ ఎస్‌పీడీసీఎల్ రూల్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు నాలుగు డీఏలను వెంటనే ఇవ్వాలని, అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీనివర్తింపజేయాలన్నారు. 1999 నుంచి 2004 వరకు రెగ్యులర్ అయిన ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ లోకి వర్తింపజేయాలని, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ చదివిన అర్హత కలిగిన కార్మికులందరికీ కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఈనెల 15వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జగ్గయ్యనాయక్, శివ, చిరంజీవి, సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, భాస్కర్, ప్రేమ్‌కుమార్, జనార్ధన్, శ్రీనివాసులు, శేఖర్ పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులు మరో ఉద్యమానికి సిద్ధం కండి




**బనగానపల్లె, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా సంక్షేమం అని చెప్పి ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాని ్న మరిచిపోయి పక్కనపెట్టిందని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం కళ్లు తెరిచేవరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల విద్య, మరియు ఆర్థికపరమైన డిమాండ్ల సాధనకు ఉద్యోగ, ఉపాధ్యాయులు మరోఉద్యమానికి సిద్ధం కావాలని ఎపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం మధుసూదన్‌రావు, జిల్లా అధ్యక్షులు బేరి మాధవస్వామి పిలుపునిచ్చారు ఏపీటిఎఫ్ డివిజన్‌కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జి లింగమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎం మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినప్పటికి ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆర్థికపరమైన డిమాండ్ల నేరవేర్చడంలో విఫలమయిందని ఇందులోభాగంగా ఉపాధ్యాయుల నిరసన అక్టోబర్ 7న విజయవాడలోని ధర్నాలో దాదాపు 10 వేల ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించ డంజరిగింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేనందున మరో ఉద్యమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జిల్లా అధ్యక్షులు బేరి మాధవస్వామి మాట్లాడుతూ దాదాపు రూ.32 వేల కోట్ల బకాయిలు నిలిచిపోయాయని వాటిని విడుదల చేయాలని కోరారు. 12వ పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని కోరారు. నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే డిఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు జి లింగమయ్య, రాష్ట్ర కౌన్సిలర్ జి సుబ్బరాయుడు, ఏటిటిఎఫ్ నాయకులు శేఖర్, దస్తగిరి పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం పొందిన వారికి టీడీపీ పార్టీ భరోసా

**దేవనకొండ, అక్టోబరు 11, ప్రభాతవార్త;**



టీడీపీ సభ్యత్వం పొందిన వారికి టీడీపీ పార్టీ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్ననరు. శనివారం మండలంలోని జిల్లేడబుడకల గ్రామంలో టీడీపీ పార్టీ సభ్యత్వం కార్డులను కప్పట్రాళ్ల బొజ్జమ్మ, తన భర్త కప్పట్రాళ్ల రామచంద్రనాయుడుతో (మాజీ ఎంపీపీ) కలిసి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి పార్టీ తరపున రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతిఒక్కరు సభ్యత్వం పొందాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌లకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# అమ్మవారి బంగారు అభరణాలు అన్ని ఉన్నాయి



**బనగానపల్లె, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం నందు బంగారు అభరణాలు మాయం లెక్కతేలని అభరణాలు అని శనివారం ఓ దినపత్రిక యందు వచ్చిన కథనం పూర్తిగా అవాస ్తవమని దేవస్థానంకార్యనిర్వాహన అధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమ్మ వారి అభరణాల మాయంపై వచ్చిన కథనం అవాస్తవం అటువంటి తప్పిదనం ఏమిజరగలేదు. దేవస్థానం రికార్డుల ప్రకారం అభరణాలు అన్ని ఉన్నాయని కార్యనిర్వాహణ అధికారి తెలిపారు.

# ప్రధాన నరేంద్ర మోడీ పర్యటన చరిత్రలో నిలిచిపోవాలి..

**- ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**




**మంత్రాలయం, అక్టోబరు11, ప్రభాతవార్త;** ఈనెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని, జనప్రభంజనంతో మోదీకి ఆత్మీయ స్వాగతం పలుకుదాం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ కార్యక్రమానికి కర్నూలు జిల్లాకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా మంత్రాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒక్కటైన శ్రీశైల మహాశక్తి పీఠం భ్రమరాంబికదేవి మల్లన్న స్వామి దర్శనం అనంతరం కర్నూలు జిఆల్లలో సూపర్ జీఎస్టీ-సూపర్‌సేవింగ్ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ప్రధానికి ఆత్మీయ స్వాగతం పలికి కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేవిధంగా దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాలుగు మండలాల ముఖ్య కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, జనసేన ఇన్‌చార్జి లక్ష్మణ్, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూటర్‌ను ఢీకొన్న ఎద్దుల బండి...

**- బాలుడు మృతి**



**మంత్రాలయం, అక్టోబరు11, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో స్కూటర్‌ను ఎద్దుల బండి ఢీకొన్న ఘటనలో శనివారం ఓ బాలుడు మృతిచెందాడు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన కురువ వీరనాగుడు, వీరేశమ్మల ఏకైక కుమారుడు కురువ భీరప్ప(5) అనే బాలుడిని మారెమ్మ దేవాలయం వద్ద స్కూటర్‌పై కూర్చోబెట్టారు. అదే సమయంలో అటువైపుగా ఓ ఎద్దులబండి వస్తోంది. అయితే ఎద్దులు బెదరడంతో ఎద్దుల బండి స్కూటర్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో బాలుడు ఎద్దుల బండి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోస్టుమార్టం నిమిత్తం బాలుడిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రైతులు పంట ఉత్పత్తులు పెంచాలన్నదే ప్రధాన లక్ష్యం



**బనగానపల్లె, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** రైతులు పంట ఉత్పత్తులు గణనీయంగా పెంచుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసలమే ధన,ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించారని కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ హెడ్ ధనలక్ష్మి తెలిపారు. శనివారం బనగానపల్లె పట్టణ శివారులో వున్న యాగంటి పల్లె కృషి విజ్ఞా న కేంద్రం నందు ధన ధాన్య కృషియోజన ప్రారంభోత ్సవ ప్రత్యక్ష కార్య క్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి హాజరయ్యారు. ధన ధాన కృషియోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పప్పు ధాన్య, అత్మనిర్బర్ మిషన్ పశుపోషణ మరియు ఫుడ్ ప్రొసెసింగ్ సంబంధించిన కార ్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. రైతులు అంతర పంటల సాగు పంట మార్పిడి వంటి పద్ధతులు పాటిస్తేనే ఇతర ఆదాయం పొందడంతో పాటు నేల ఆరోగ్యం కాపాడగలమని సూచించారు. డాక్టర్ జాన్సన్ పరిశోధన సహా సంచాలకులు (ఏడిఆర్) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం నంద్యాల వారు మాట్లాడుతూ పూర్వం భారతదేశం పంట ఉత్పత్తుల్లో అగ్రగామిగా రాణించినప్పటికి కాల క్రమేణ వాతావరణ ప్రభావం వల్ల దాదాపు 24 పంటల్లో ఉత్పాదకత తగ్గిందని వాటి మెరుగుదలపై దృష్టి కేంద్రీకరించడమే ధన ధాన్య కృషిపథక ఉద్దేశమన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి పథకం ఉద్దేశాలు వివరిస్తు అపరాల సాగు, సాధారణ విస్తీర్ణం కంటే 16 శాతం తక్కువగా ఉందని తెలిపారు. పంటల సరళిలో మార్పులు చేపట్టి దిగుబడులు పొందాలని ఆయన సూచించారు. సుధాకర్ శాస్త్రవేత్త కెవికె అపరాల సాగు యాజమాన్య పద్ధతులు వివరించారు. బాలరాజు శాస్త్రవేత్త ప్రకృతి వ్యవసాయ ఉద్దేశాలు, నవసూత్రాలు వివరించారు. వ్యవసాయ సాంకేతి తల ప్రదర్శన ఏర్పాటు చేసి కెవికె అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు జీవ శిలీంద్ర నాశినిలు చిరుధాన్యాల విలువధారిత ఉత్పత్తులు ప్రకృతి వ ్యవసాయ ఉత్పత ్తులు ప్రదర్శించారు. ఈ కార ్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ భూషన్న, ఉపసర్పంచ్ బురానుద్దిన్, బనగానపల్లె పంచాయితీ జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి, వై శ్రీనివాసులు, సురేష్‌కుమార్, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, కెవికె అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రకృతి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయవాదిగా గిరిజన ముద్దుబిడ్డ

**: దేశావత్ రామ్ నాయక్ హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు**



**ఆత్మకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** గిరిజన ముద్దుబిడ్డ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చి విద్యలో మరో అడుగు ముందుకు వేసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో పట్టా పొంది నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని గొల్లపేటలో నివాసముంటున్న గిరిజన యువకుడు దేశావత్ రామ్ నాయక్ శనివారం హైకోర్టులో న్యాయవాదిగా బార్ కౌన్సిల్ మెంబర్గా అవకాశం దక్కించుకున్నారు ఈ సందర్బంగా కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు పేదరికంలో కష్టపడి చదివి న్యాయవృత్తిలో పేదలకు అండగా నిలిచే విధంగా న్యాయస్థానం వృత్తిని ఎన్నుకోవడం జరిగిందని దేశావత్ రామ్ నాయక్ అన్నారు నల్లమలలో ఎంతోమంది గిరిజనులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు పేదరికంలో నలుగుతున్న కుటుంబాలకు అన్యాయం జరుగుతే అలాంటివారికి న్యాయవ్యవస్థపరంగా న్యాయం చేసేందుకు ముందు ఉంటానని వివరించారు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని నేటి యువతరానికి ఆదర్శంగా ఉంటూ ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమని కొనియాడారు

# గురుకుల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం




**కర్నూల్ హాస్పిటల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఉదయం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కర్నూలు నందు"జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదిఖారి డాక్టర్ రియు కిషోర భాలికల లో పోషకాహార ప్రాముఖ్యత అనే అంశాల పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదిఖారి డాక్టర్ పి.శాంతికళ మాట్లాడుతూ లింగ నిష్పత్తి నందు అస మతుల్యత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు, ప్రతి భాలిక ఒక లక్ష్యముతో ముందుకు వెళ్ళాలని, అంతేకాకుండా ఆడపిల్లలు చదువు కోవడం వల్ల వారు ఆర్థిక స్వావలంబన సాదించి వారికి ఉజ్వల భవిష్యత్తు సాకారం అవుతుందన్నారు. కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతనిద్దాం, చదవనిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే, స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయం లోనూ తక్కువకాదని తెలిపారు. అందుకే ఈనాడు అన్ని రంగాలలోను స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో,వైద్యులు డాక్టర్. సునీల్ కుమారి, డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి ఆరోగ్య విద్యా భోధకులు పద్మావతి , పిసి పి ఎన్ డి టి య్యాక్మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత , పాఠశాల హెడ్ మాస్టర్ సలోమి , ప్రోజెక్ట నిస్ట్ ఖలీల్, ఆరోగ్య కార్యకర్త ఉమామహేశ్వారి, ఆశా, తదితరులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ టీం తుగ్గలి మండలంలో పర్యటన



**పత్తికొండ, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లగుండ్ల, పత్తికొండలోని 10వ అంగన్వాడీ కేంద్రాన్ని నీతి అయోగ్ టీం జోసఫ్ , మధు సిడిపిఓ లలిత సూపర్‌వైజర్ అంబికా త్రివేణి సంధర్శించారు. ఈ కార్యక్రమంలో గృహ సందర్శనలో లబ్దిదారులకు స్టాక్ అందుతుందా లేదా అంగన్వాడీ కేంద్రాలలో మొదటి మరియు మూడవ బుధవారం కమ్యూనిటీ బేస్ట్ ఈవెంట్స్ జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రోత్ ఎత్తులు బరువులు సమయానికి చెక్ చేస్తున్నారా లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నా భోజనం ఎలా ఉంది అని తనిఖీ చేశారు.

# బీజేపీ సీనియర్ నాయకుడు జక్కన్న ఆచారి మృతి



**హొళగుంద, అక్టోబరు11, ప్రభాతవార్త;** మండల బీజేపీ సీనియర్ నాయకుడు బడిగేరు జక్కన్న ఆచారి(72) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని బీజేపీ పార్టీ మండల కన్వీనర్ ఈ.సుధ, ప్రసాద్, చిదానందలు అన్నారు. జక్కన్న ఆచారి మృతి పట్ల వారు సంతాపం తెలియజేశారు. పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధి కోసం అహర్ని శలు జక్కన్న ఆచారి కృషి చేశారన్నారు. బీజేపీ పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియా డారు. మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, కూటమి నాయకులు తిప్పయ్య, పంపాపతి, దుర్గయ్య, వీరన్నగౌడ్, గ్రామపెద్దలు తదితరులు జక్కన్న ఆచారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

# ఎంపీఈఓల జీతాలను పెంచాలని వినతి

**మంత్రాలయం, అక్టోబరు11, ప్రభాతవార్త;**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణకు ఎంపీఈఓల సంఘం తరపున సమస్యలను విన్నవించారు. జీతాలు పెంపుపై రాష్ట్ర అధ్యక్షులకు యూనియన్ నాయకులు తెలియజేశారు. ఎంపీఈఓలకు ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, పని విధానంపై వివరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సుధాకర్, విజయశేఖర్, ఈశ్వరయ్య, నిరంజన్, అంజనకుమార్, ప్రసాదరావు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం..

కార్పొరేట్ కాబంద హస్తల్లో వ్యవసాయం.. : సంస్కరణల పేరుతో వ్యవసాయం, పారిశ్రామిక రంగాన్ని దెబ్బతీస్తున్నారు. : ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి : ఆత్మకూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలి : ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా 2వ మహాసభలు ఉత్సాహభరితంగా ప్రారంభం







**ఆత్మకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా2 వ మహాసభలు శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో అగ్రభాగాన రాష్ట్ర, జిల్లా నాయకత్వం లో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గౌడ్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి. రమేష్ కుమార్ అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. రైతంగా సమస్యలు, గ్రామీణప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార వేదికగా ఆత్మకూరు ప్రాంతంలో మహాసభలు జరుగడం అభినందనీయ మన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల సమస్యలు పైన పనిచేయడంతోపాటు రైతులకు వ్యవసాయంలో ఇచ్చే పెట్టుబడులు పెంచాలన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ కబంద హస్తల్లో ఉంచేందుకు మోడి ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన కేంద్రం మొండి చేయి చూపిస్తుందని విమర్శలు చేశారు. రాబోయో కాలంలో వ్యవసాయ మార్కెట్ లను రద్దు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. నిత్యావసర ధరలను తగ్గించకపోగా ఉన్న మూడు చట్టాలను రద్దు చేసిందన్నారు. ఢిల్లీలో ఏ ఐ కేఎస్ చేసిన ఆందోళన ఫలితంగా మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. సహకారం వ్యవస్థ ను తన గుప్పిట్లో పెట్టుకోవడానికి నిర్వీర్యం చేస్తున్నదని బీజేపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ధరలు పెరిగిపోతున్నాయి ధరలు తగ్గాలంటే జి ఎస్టీ తెస్తున్నామని మోడీ చెప్పారు. కానీ ప్రజల వద్ద ముక్కు పిండి జి ఎస్టీ ని వసులు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టు ల పేరుతో పెద్ద ఎత్తున పేదల భూములు లాక్కుంటున్నారు. శ్రీకాకుళం నుండి అనంతపురం జిల్లా వరకు భూములను లాక్కొని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు. పిన్నపురంలో రైతుల భూములు లాక్కొని వారిని కూలీలుగా మార్చుతున్నారు. విశాఖలో లూలు కంపెనీ కి వందల కోట్లు భూములను ఆపణంగా అప్పగిస్తున్నారు. రాష్టంలో ఉన్న మెడికల్ కళాశాలలను వాటి స్థలాలను తెలుగుదేశం నాయకులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ను శిరిడి సాయి కంపెనీ కోసం, ఆధాని కోసం తెచ్చారన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టుకుంటే సెల్ ఫోన్ లకు ముందు ఎలా రీఛార్జ్ చేసుకుంటామో ఆలా ముందుగానే చేసుకోవాల్సి వస్తున్నాదన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగంలో సంస్కరణలు పేరుతో ప్రయివేట్ రంగాన్ని పెద్దఎత్తున తెస్తున్నారన్నారు. పొగాకు, మొక్కజొన్న, తదితర పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతు సంఘం పోరాట ఫలితంగా అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. యూరియా కొరత సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేశాడని ముఖ్యమంత్రి పై మండి పడ్డారు. అమెరికా కంపెనీకు అనుకులంగా మోడీ ఉంటున్నాడని, ట్రంప్ మన దేశం పై 50 శాతం పన్ను వేస్తే వాటి గురించి మాట్లాడటం లేదని, చైనా ఇతర దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా గళం విప్పుతుంటే మోడీ మాత్రం మోకారిల్లుతున్నాడని విమర్శించారు. రాబోయో కాలంలో రైతు సంఘం చేపట్టబోయో ఉద్యమాలకు రైతంగం మద్దతు ఇవ్వాలని ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. రమేష్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఏర్పడిన రైతు సంఘం పట్వారి, పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు సల్పిందన్నారు. రాబోయో కాలంలో పెద్దాయత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. విభజన హామీలు అమలు చేసి మోడీ రాష్టానికి రావాలి సీఐటీయూ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం మాట్లాడుతూ ఈ నెల 16 న మన జిల్లా కు ప్రధాన మోడీ వస్తున్నాడు.. విభజన హామీల్లో ఉన్న అంశాలను అమలు చేయాలనీ అప్పుడే రాష్టానికి రావాలన్నారు. కార్మికులకను రైతుల సంక్షేమన్ని విస్మరించి విభజించు పాలించు పద్ధతిలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్టంలో కూటమి ప్రభుత్వలు ఉన్నాయన్నారు. కార్మికులు కర్శకులు, ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆత్మకూర్ ప్రాంతంలోని లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మించాలి. రాజశేఖర్. జిల్లా ప్రధాన కార్యదర్శిఆత్మకూరు ప్రాంతంలో ని పాములపాడు, కొత్తపల్లి ఏరియాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తే ఆ ప్రాంతం అంత శాశ్యామలం అవుతుందని. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు ఉపాధి అవకాశాలు నంద్యాల జిల్లా పొగాకు రైతులను ఆదుకోవడంలో జిల్లా ప్రజాప్రతినిధులు విఫలం చెందారని విమర్శించారు. రైతులను ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే లు చిలక పలుకులు పలుకుతూన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సుబ్బారామి రెడ్డి లాంటి వ్యక్తులకు కోట్లు రూపాయలు బ్యాంకుల్లో రద్దు చేస్తున్నారు తప్ప రైతుల అప్పులు రద్దు చేయడంలో ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. రైతులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రాజకీయాలు అజెండాలు ప్రక్కన పెట్టి రైతుల సమస్యల పై ప్రజా ప్రతినిధులు ఎందుకు నోరు మెదపలేదని బహిరంగ సభలో ప్రశ్నించారు మొదటి రోజు ఆత్మకూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు జిల్లా 2వ మహాసభ విజయవంతంగా కొనసాగడం రైతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, కౌలు రైతు జిల్లా సంఘం కార్యదర్శి సుధాకర్, రామచంద్రయ్య వెంకటేశ్వరరావు సుబ్బరాయుడు సురేష్ రణధీర్ బైరాపురం మహబూబ్ బాషా రైతు సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను జయప్రదం చేయండి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్**



**నందికొట్కూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఈ నెల 16న దేశ ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం మరియు కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షుడు మానపాటి శ్రీనివాసగౌడ పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు అలుపెరగని పోరాట యోధుడు కారణజన్ముడు అయిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ ప్రాంతానికి అందులో మహాపుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం పర్యటనతో ఇక్కడ తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ది చెందడానికి అవకాశం ఉందని అలాగే కర్నూలు పర్యటనతో సీమ ప్రాంతం ఎంతో అభివృద్ది చెందుతుందని ఇది గొప్ప అవకాశమని వారు తెలిపారు. జిఎస్టీ తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి వారికి ఎంతో ఊరట కలిగిందని, కూటమి ప్రభుత్వానికి కేంద్రం అండగా నిలుస్తున్నదని, ప్రధాని పర్యటనతో రాయలసీమ మరింత అభివృద్ది చెందుతుందని కావున కూటమి నాయకులు, కార్యకర్తలు అందరు సమిష్టిగా విజయ వంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అగస్త్య శంకర్‌గౌడ్, బిజేవైఎం నాయకులు వెంకటేశ్వర్లు, ఓబిసి నాయకులు అశ్వినికుమార్, మండల అధ్యక్షుడు మురళీశ్రీకాంత్ యాదవ్, సిడి ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మంచిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత

**కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**



ప్రధాని నరేంద్రమోఢీ ఈనెల 16న కర్నూలు పర్యటన విజయవంతం కావాలన్న ఉద్దేశ్యంతో మన అడిటర్ల అసోసియేషన్ తరుపున సమాజంలో మంచిని ప్రోత్సహించడం మనందరి బాధ్యతని ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రత్యేకంగా జివిస్టీ తగ్గించడం వల్ల సామాన్య ప్రజలకు గణనీయమైన లాభం చేకూరుతుందని ఇటువంటి ప్రజా ప్రయోజనకార్యక్రమాలు చేపట్టి మనం పెద్ద ఎత్తున అడిటర్ల సమీకరణతో గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని అడిటర్ల అసోసియేషన్ పేర్కొంది. కార్యక్రమంలో అడిటర్ల అసోసియేషన్ స్టేట్ సెక్రెటరీ జింక తిరుపాలు, ఈసీ మెంబర్ ఏ రమణయ్య, ప్రసిడెంట్ బి వెంకటరమణ, సెక్రటరీ నరసింహయ్య, కార్తీక్ కుమార్ పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో హర్షం..

**- అన్నివర్గాల ప్రజల సంక్షేమమే కేంద్ర, కూటమి ప్రభుత్వ ధ్యేయం - కూటమి నాయకులు**

**హొళగుంద, అక్టోబరు11, ప్రభాతవార్త;**



ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో 2024-26 సంవత్సరానికి సంబంధించి పార్టీ సభ్యత్వం కార్డులను కూటమి నాయకులు శనివారం ఇంటింటికి తిరిగి అందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ధరల తగ్గుదల గురించి బూత్ నంబర్ 55, 56, 57, 58లలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గిస్తూ, వ్యాపారులకు ఊరటనిచ్చే ప్రజా ప్రభుత్వం నిర్ణయం ఈ జీఎస్టీ సంస్కరణలు అని తెలిపారు. ప్రతి కుటుంబం వాడే కనీస వస్తువులైన పాలు, బియ్యం, గోధుమలు, కూరగాయలపై సున్నా శాతానికి జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి పెద్ద ఊరట లభించిందన్నారు. ఇందులో భాగంగా ట్రాక్టర్లపై 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతుకు సుమారు రూ.40 వేలు పొదుపు అవుతుందన్నారు. అలాగే ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలపై 18 శాతం నుంచి 5 శాతం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లపై 12 శతం నుంచి 5 శాతం, సోలార్ పరికరాలపై 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. చిన్న వ్యాపారుల అభివృద్ధికి, ప్రజల జీవితానికి నేరుగా ఉపయోగపడేవిధంగా ప్రతి కుటుంబం, ప్రతి రైతు ప్రతి వ్యాపారికి లాభం కలిగిస్తుందన్నారు. జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చి తమకు ఖర్చుల భారాన్ని తగ్గించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ నాయకులు, ఉప సర్పంచ్ సవారప్ప, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**రుద్రవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**



శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1,00,116లు దాతలు విరాళంగా అందజేశారు. శనివారం ఆలయ చైర్మన్ సింగతల మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలంలో కొండమాయపల్లె పంచాయితీ వెలుగలపల్లి గ్రామ పొలిమేరలో రుద్రవరం, అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలిసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి నంద్యాల పట్టణ వాస్తవ్యులు రాజారావు, వసంత సుందరి దంపతులు రూ.1,00,116లు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అపద సమయంలో శక్తియాప్ ఆయుధం

**మహానంది, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**



మహిళలకు అపద సమయంలో శక్తియాప్ ఆయుదంగా పనిచేస్తుందని నంద్యాల శక్తి టీమ్ హెడ్‌కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్ అన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు శక్తియాప్ సైబర్ క్రైం, బాల్యవివాహాలు, మాధకద్రవ్యాలు, చైన్ స్నాచింగ్ 799348511, 1098, 112, 1930 గురంచి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఖచ్చితంగా శక్తియాప్‌ను తల్లితండ్రుల ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొని అపద సమయంలో పోలీసుల సహాయం పొందాలని తెలిపారు. శక్తియాప్‌ను వినియోగిస్తున్న సమయంలో శక్తియాప్‌లో ఎస్ఓఎస్ కాల్స్ అనే అప్షన్‌ను ఎంపిక చేయడం ద్వారా బాధితుల లైన్ లోకేషన్ పోలీసులకు చేరబడుతుందని క్షణాల్లో పోలీసులు అక్కడికి చేరుకొని సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమలో నంద్యాల శక్తిటీమ్ పోలీసులు వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ స్నేహలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**; కె జగన్నాథం**

**కర్నూలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి :**



రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కి ఆరోగ్యశ్రీ నిధులు 2 వేల 700 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రికి ఎగనామం పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిగుజారుడుతనం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ విషయాలన్నీ వైద్యులు, వైద్యశాల యజమానులు ఎవరికి చెప్పలేక రోడ్లమీద కొచ్చి ఉద్యమాలు చేయలేక నలిగిపోతున్నారు. కొంతమంది వైద్యశాల యజమానులు గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు విడుదల చేయమని అడిగితే కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఆసుపత్రుల యజమానుల పైన తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం నీతి నిజాయితీ మరచి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది తక్షణమే నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రములోని పేషెంట్స్ చావు బ్రతుకుల్లో ఉంటారు డబ్బులు చెల్లించి ఈ రోజుల్లో ఏ వర్గ ప్రజలు కూడా వైద్యం చేయించుకోలేని పరిస్థితి కావున ఇప్పటికైనా ఇలాంటి అత్యవసర పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలలకు విడుదల చేయాల్సిన ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయాలి కక్ష సాధింపులకు పోకూడదు ప్రజల ప్రాణాలు కాపాడాలి లేనిపక్షంలో ఎంత మంది ప్రజలు ప్రాణాలు ప్రాణాలు పోగొట్టుకుంటారో తెలియని పరిస్థితి ఉన్నది. కావున ఈ విషయమై తక్షణమే ప్రభుత్వ స్పందించాలని నిధులు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నెట్వర్క్ హాస్పిటల్ యాజమాన్యాలకు మద్దతుగా ప్రజలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## క్యూర్ అండ్ యోగ సెంటర్‌ను సందర్శన

**పత్తికొండ, అక్టోబరు 11, ప్రభాతవార్త :**



స్తానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో మరియు ఒకేషనల్ ట్రైనర్ సుశ్రీ సారధ్యంలో ప్రాక్టికల్ మరియు థియరీ కింద 9,10వ తరగతి బాలికలను ఆదోనిలో ఉన్న సోమిశెట్టి నేచర్ క్యూర్ అండ్ యోగ సెంటర్‌ను శనివారం సంధర్శించారు. అక్కడ పిల్లలకు డాక్టర్.సోమిశెట్టి కౌశిక్ అనేక విషయాలను విద్యార్థినీలకు తెలిపారు. పిల్లలకు అడ్వాన్స్ తెరపి ఎలా చేయాలి, ప్రాణాయామ ఎలా చేయాలి, చర్మం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అక్కడ తయారు చేసినటువంటి ఎక్విప్మెంట్ గురించి వివరించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీకే నిర్మల, సరితా తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం సినిమా పోస్టర్ అవిష్కరణ

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం అహోబిలం సినిమా పోస్టర్‌ను అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతింద్ర మహాదేశికన్ స్వామి అవిస్కరించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామిక వేత్త, చిత్ర నిర్మాత శెట్టి విజయ్‌కుమార్ అహోబిల పుణ్యక్షేత్రం యొక్క పవిత్రత గురించి అహోబిల క్షేత్రం నిర్మించడం జరుగుతుందన్నారు. అహోబిలం దేవస్థానం సిఐ ఓ సౌందరాజన్, ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్, స్థానిక అర్చకులు, అహోబిలం చిత్రం డైరెక్టర్ జగదీష్, కో డైరెక్టర్ అజయ్, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీఓంకార సిద్దేశ్వరస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా ఏ చెన్నారెడ్డి

**బండిఆత్మకూరు. అక్టోబర్ 11, ప్రభాతవార్తః**



మండలంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన అతిపురాతన క్షేత్రం శ్రీఓంకార సిద్దేశ్వరస్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా అల్లె చెన్నారెడ్డి, పాలకమండలి సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. నంద్యాల డివిజన్ ఆలయ ఇన్‌స్పెక్టర్ హరిచంద్ర ప్రసాద్‌రెడ్డి, ఈవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు చెన్నారెడ్డి, సుబ్బలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, గీతా, దివ్య, బాల మద్దిలేటి, హేమలత, చంద్రశేఖర్, శేఖర్, మారాసు నారాయణ, వెంకటేశ్వర్‌రావుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం నూతన కమిటీని పూలమాలలు శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కెసికెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, అల్లె ఈశ్వర్‌రెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాయిబాబా రెడ్డి, మద్దిగారి పాపయ్య, ఏ కోడూరు సొసైటి చైర్మన్ సుబ్బారెడ్డి, బైరెడ్డి మధుసూధన్‌రెడ్డి, జాకీర్ ఖాన్, మోక్షేశ్వర్‌రెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, పరమటూరు రాజశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోఢీ పర్యటనను విజయవంతం చేద్దాం

**- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబాన**



**బండిఆత్మకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్తః** ఈనెల 16న శ్రీశైలంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబాన అన్నారు. శనివారం మండలంలోని ఓంకార క్షేత్రంలో శ్రీశైలం నియోజకవర్గంలో బిజెపి విస్తృస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు తరలివచ్చి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని కూటమి నాయకులతో తరలి రావాలన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రధాని సభ ప్రాంగణానికి చేరుకుంటారని అనంతరం జివిస్టీ గురించి వివరిస్తారని తెలిపారు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, బిజెపి బండిఆత్మకూరు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్ చింతా నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, మహానంది అధ్యక్షులు కిరణ్‌కుమార్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి వద్ద రోడ్డు వేయిస్తాం

**- మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్**

**వెల్దుర్తి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణ సమీపంలో కర్నూలు వైపున ఉన్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద సిసి రోడ్డు వేయిస్తామని మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండి సిసి రోడ్డు దెబ్బతింది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న ఆయన శనివారం అక్కడకు చేరుకొని పరిశీలించారు. అదే సమయంలో డోన్ ఆర్‌టిసి బస్సులు ఈ గుంతల కారణంగా వెల్దుర్తి పట్టణంలోకి రావడం లేదని తెలుసుకొని డోన్ ఆర్‌టిసి డిఎంతో కలిసి ప్రజల సౌకర్యంకై బస్సులు పట్టణంలోకి నడపాలని కోరారు. ఇలా గుంతలు ఉంటే బస్సులు నడపలేమని హైవేలోనే ఆపుతామని డిఎం చెప్పారు. గుంతలను పూడ్చి రోడ్డు వేయించాలని డిఎం కోరగా ప్రజల మేలుకోసం తాను సిసి రోడ్డు వేయిస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలోని రాణితోట, మందిరం వీధులలో రామళ్లకోట రోడ్డు నుంచి ఎంపిడిఓ ఆఫీస్ రోడ్డు వరకు సిసి రోడ్డు, డ్రైనేజి, త్రాగునీటి పైపులైన్‌ను తాము వేస్తామన్నారు. ఇందుకు సంబంధించి రామళ్లకోట రోడ్డులో రాణితోట వీధి వద్ద ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. త్వరలోనే పనులు చేపట్టి పూర్తిచేసా_మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీటిసి ఐజయ్య, పూలరాముడు, మల్లికార్జున, హరి, వార్డు సభ్యులు శంకర్ పాల్గొన్నారు.

## అడబిడ్డలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్తః**



అడబిడ్డలు దేశ సౌభాగ్యానికి ప్రతీకలని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ అఫీసర్ వెంకటరమణ తెలిపారు. శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ మండలం అహోబిలం ప్రాథమిక ఆరోగయకేంద్ర పరిధిలోని ఆర్ కృష్ణాపురం, స్థానిక ఆరోగ్యసిబ్బందితో కలిసి కౌమార బాలికలు, తల్లులు, మహిళా మూర్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అడబిడ్డల జననాల సఖ్య మగ బిడ్డల జననాలతో పోలిస్తే సమానస్థాయికి దగ్గరగా పెరిగినట్లు అనిపించినా కాల క్రమేణా అడబిడ్డల సంఖ్య తగ్గుతుందని అవేదన వ్యక్తం చేశారు ఇందుకు ప్రధాన కారణాలు తెలియని వయసులో అవాంచిత గర్భాలు ధరించడమే అన్నారు. బాలికలు, యువతులు, తల్లులు కలిసి ర్యాలీ నిర్వహించారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పద్మజ, ఆశా కార్యకర్తలు శాంతకుమారి పాల్గొన్నారు.

## అడ్వకెట్ రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలి

**నందికొట్కూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:**



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిన అడ్వకెట్ రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ర్యాలీ చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. చెరుకుచెర్ల గాబ్రియేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు అత్యున్నత స్థాయికి ఎదిగిన ఒక సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూరి గవాయి ఎదుగుదలను సహించలేక ఇలాంటి దాడులకు పాల్పడ్డారన్నారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఉన్మాది అయిన రాకేష్‌కిషషోర్‌ను వెనుక వేసుకొచ్చి న్యాయవ్యవస్థలో వాధించే దదానికి లేకుండా సభ్యత్వం రద్దు చేశామని కంటితుడుపు చర్య అని ఆయన విమర్శించారు. భవిషత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్‌బీబీ, లక్ష్మిదేవి, మణికుమారి, వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతిదేవి విగ్రహా ప్రతిష్ట

**ఆలూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:**





పట్టణంలోని ప్రభుత్వ బాలుర-1 ఉన్నత పాఠశాలలో 1997-1998 బ్యాచ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీసరస్వతిదేవి విగ్రహా ప్రతిష్ట వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంధర్భంగా అర్చకులు అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, కుంకుమార్చన, నవగ్రహా పూజలు చేశారు. పూర్వపు విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో రూ.2 లక్షలతో పాఠశాల ఆవరణంలో ఆలయం నిర్మించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పూర్వపు విద్యార్థులు ముందుకు సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధాకరాణి అభినంధించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా తపాసులు విక్రయిస్తే.. చర్యలు

**నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి**
దీపావలిని పండుగను పురస్కరించుకుని ఎలాంటి అనుమతులు లేక పోయిన అక్రమంగా టాపాసులు నిల్వ ఉంఇచని విక్రయించిన చర్యలు తప్పవని ఎయస్‌పి యంజావలి అన్నారు.శనివారము అమె మాట్లాడుతూ దీపావలి పండుగ అంటు చాలా మంది ఎలాంటి అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్నారని అది చట్టరీత్య నేరమన్నారు. నిర్వహకులు ప్రభుత్వం సూచించిన నిబందనలు జాగ్రత్తగా పాటించాలన్నారు. నిబందనలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పేలుడు పదార్థాల చట్టము ప్రకారము కేసు నమోదు చేయడము జరగుతుందన్నారు. అలాగే అనుమతి పొందిన కూడా ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమానాలు సూచనలు పాటిస్తూ ఫాప్‌లు ఏర్పాటు చేసుకురని టపాసులను విక్రయించాలని అమె చెప్పారు. దీపావలి పండుగ నేపద్యములో



ఫైర్‌క్రాకర్స్ ఫాపునిర్వహాకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన వాటిపై ఫైర్ సేఫ్టీ నిబందనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా లేదా అనే విషయపై పోలీసుఅదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వమించడము జరుగుతుందన్నారు. నంద్యాల సబ్‌డివిజన్‌నందుదీపావలి టపాసులు విˌయదారలు జనసంచారము ఉన్న ప్రదేశాల్లో ప్రజల నివాస ప్రాంతాల్లో టపాసులు విక్రయించారాదని ప్రభుత్వఅదికారులు నిర్దేశించినప్రదేశాల్లో మాత్రమే ప్రభుత్వ నిబందనల ప్రకారము దుఖానాలు ఏర్పాటు చేయాలన్నారు. బాణసంచావిక్రయదారులు చట్టం సూచించిన నిబందనలు జాగ్రత్తలు పాటించాలని నీరుఇసుక తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయదుఖానాల్లో సిద్దంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను తపాసులు విక్రయల పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఫైర్‌సేఫ్టి ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏదైన అగ్ని ప్రమాదముసంభవిస్తే తీసుకోవల్సిన చర్యలపై అవగామణ కలిగి ఉండాలన్నారు. పోలీసునియమ నిబందనలకు విరుద్దంగా ఎవరైనా ప్రవర్థిస్తే వారిపై చట్టప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్న వెంటనే డయల్ 112లేదాసంబందిత పోలీసు స్టేషన్‌కు సమాచారము అందించాలని పోలీసులకు సమాచారము అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామనిచెప్పారు.

# ఆ ధృవపత్రాలు లేనిది వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**– సి ఐ వెంకటేశ్వర్‌రావు**

**బేతంచెర్ల, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**
ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలు లైసెన్సు, ఇన్సురెన్స్, ఆర్‌సి వంటి ప్రభుత్వ ధృవపత్రాలు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటేశ్వర్‌రావు శనివారం ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా పోలీస్ ఉన్నతాధికారుల అదేశాల మేరకు పట్టణం, మండలంలోని ట్రాక్టర్ల యజమానులతో నందివర్గం ఎస్‌ఐతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ అతివేగం, తరుచు ప్రమాదాలకు కారణం అవుతుందని దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్న విషయాన్ని యజమానులు డ్రైవర్లు గుర్తించాలన్నారు. అలాగే ట్రాక్టర్లకు సంబంధించిన అన్ని రకాల ప్రభుత్వ ధృవపత్రాలతో పాటు భీమా తప్పనిసరిగా



చేయించాలని అలాగే డ్రైవర్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ధృవపత్రాలు లేవు అన్న విషయం తెలిస్తే కఠిన సెక్షన్లతో కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందన్నారు. రహదారుల నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఏవరైనా అర్హత కలిగి డ్రైవర్ లైసెన్సులు లేనివారు ఉంటే వారి పేర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలని అలాంటి వారికి డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌తో సంప్రదించి లైసెన్స్‌లు అందేలా చుస్తామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నవిషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించుకోవాలని హితవు పలికారు. ప్రతిఒక్కరు రహదారుల నిబంధనను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వారితో పాటు స్థానిక పోలీసులు, ట్రాక్టర్ యజమానులు ఉన్నారు.

## ప్రధానమంత్రి సభా ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించిన మంత్రులు అధికారులు



**కర్నూల్ హాస్పిటల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త**
ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశమునకు హాజరైన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి వర్యులు బీ.సీ జనార్ధన్ రెడ్డి , కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి , కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాజి నీటి పారుదల శాఖామాత్యులు శ్రీదేవినేని ఉమా మహేశ్వరరావు డి.సి.ఎం.ఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ కుర్నూల్ పార్లమెంట్ టి.డి.పి ఉపాధ్యక్షులు పుల్లయ్య అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుడు పార్థివదేహానికి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**
మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గడ్డం వెంకటరామయ్య మృతదేహం వద్ద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నివాళ్లు అర్పించారు. అనారోగ్యంతో బాధపడుతూ రెండురోజుల క్రితం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి హుటాహుటిన బయలుదేరి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని తెలిపారు. కుటుంబానికి ఏ అవసరం వచ్చినా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. వీరితో పాటు కెసికెనాల్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, మహానంది దేవస్థానం మాజీ ఛైర్మన్ సురేష్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, క్రాంతికుమార్ యాదవ్, ఉల్లి మధు, కేశాల, మారెడ్డి జయరాం, సుబ్రమణ్యం, స్థానిక నాయకులు రాముడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఫార్మసీ వెబ్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

**కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**




ఎన్నో రోజులుగా ఎదురుస్తు బైపిసి స్ట్రీమ్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బి ఫార్మసీ ఇతర సంబంధిత కోర్సులకు సంబంధించిన వెబ్ కౌన్సిలింగ్ షెడూ ్యల్‌ను అధికారికంగా విడుదల చేసిందని కర్నూలు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బి ఫార్మసీ విద్య ప్రస్తుతం అత్యంత డిమాండ్ ఉన్న ప్రొఫెషనల్ కోరు ్స అని విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందన్నారు. మెడికల్ కోడింగ్ ఫార్మా ప్రొడక్షన్ క్వాలిటి అష్యూరెన్స్ రెగ్యులేటరి అఫైర్స్ ఫార్మకో విజిలెన్స్ రీసర్చ్ క్లినికల్ ఫార్మసి వంటి రంగాల్లో విస్తృతమైన కేరియర్ అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 12 విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు ప్రారంభం అవుతుందని అక్టోబర్ 13, 14 అప్లోడ్‌చేసిన సర్టిఫికెట్లు, వెరిఫికేషన్ అక్టోబర్ 14 వెబ్ అప్సన్స్ సెలక్షన్, అక్టోబర్ 18, సీట్లు కేటాయింపు ఫలితాలు విడుదల. అక్టోబర్ 21 కళాశాలలో రిపోర్టింగ్ చేసి అడ్మిషన్ పూర్తిచేయాలని తెలిపారు. డా.ఎం రాజ్‌కమార్ విద్యార్థుల విజయవంతమైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు కౌన్సిలింగ్‌లో పాల్గొని అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# పగిడ్యాల జెడ్పీపాఠశాల బోర్డు దిమ్మెలను డీ కొన్న వాహనం

**: కూలిన దిమ్మెలు బోర్డు పాఠశాలలోకి వెళ్లేందుకు అంతరాయం**






**పగిడ్యాల, అక్టోబరు 11, ప్రభాతవార్త**
పగిడ్యాల జెడ్పీపాఠశాల ముఖద్వారం వద్ద దిమ్మెలను వాహనం "డీ" కొనడంతో విరిగికిందపడటంతోపాటు పాఠశాల బోర్డు కిందపడింది దీంతో పాఠశాలలోకి వెళ్లేందుకు అంతరాయం ఏర్పడిందనీ స్థానిక విద్యార్థులు శనివారం తెలిపారు. పగిడ్యాల మండలంలోని వివిధపాఠశాలకు చెందిన విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పుస్తకాలు జెడ్పీపాఠశాలకు చేర్చి అక్కడి నుండి ఆయాపాఠశాలలకు పంపిణీ చేసేందుకు పుస్తకాలు రాగానే పంపిణీ చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే పుస్తకాలలోడుతో వచ్చిన వాహనం పాఠశాలలోకి వెళ్తున్న నేపథ్యంలో పాఠశాల బోర్డ దిమ్మెలను " డీ" కొనడంతో బోర్డు నేలకూలింది. దీంతో పాఠశాలలోకి వెళ్లడానికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అంతరాయం నెలకొందని పలువురు విద్యార్థులు తెలిపారు. పాఠశాల ఆవరణములో స్టేడియంకు వెళ్లే క్రీడాకారులు, క్రీడామైదానంలో ఉదయం సాయంత్రం యువకులు, వృద్దులు వాకింగ్ వ్యాయం చేయడానికి పాఠశాలలోకి వెళ్లడానికి ఇబ్బంది ఉందనీ పలువురు చెప్పారు. సోమవారం పాఠశాల ప్రారంభము కాకముందు మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించవలసిన అవసరంఎంతైనావుంది.

# ఎమ్మెల్యే చొరవతో.. భాధితురాలికి భారీగా ఆర్థిక సహాయం



**నందికొట్కూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామానికి బోయ పక్కిరయ్య పిఎస్‌కే కంపెనీలో డైలి కూలిగా పనిచేస్తుండగా ప్రమాద వశాత్తు టిప్పర్ తగిలి మృతి చెందాడు, ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి పిఎస్‌కె కంపెనీ వారితో భాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్చించి మృతునికి ఇద్దరు పిల్లలు, భార్య వికలాంగురాలని వారిని ఆదుకోవాలని తెలిపారు. పిఎస్‌కె కంపెనీ వర్క్ మ్యాన్ కాంపన్‌జేషన్ క్రింద భాధిత కుటుంబానికి రూ.15.50 లక్షలు ఇచ్చేలా ఒప్పించారు. సంఘటన సమయంలో రూ. 2.50లక్షలు నగదును అందజేశారు. శనివారం మంజూరు అయిన రూ.13 లక్షల చెక్కును ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మృతుని భార్యకు అందజేశారు. తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందేలా చేసిన ఎమ్మెల్యే, ప్రసాద్‌రెడ్డికి కటుంబసభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సారా తయారీ కేంద్రాలపై దాడులు సారా పట్టివేత



**నందికొట్కూరు, అక్టోబరు 11,ప్రభాతవార్త:**
జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్, కర్నూలు ఎన్ఫోర్స్మెమెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ రాజశేఖర్‌గౌడు ఆధ్వర్యంలో పట్టణంలోని నీలి షికారి కాలనీ నందు సారా తయారీ కేంద్రాలపై దాడులు చేసి సారాయి తయారికి సిద్దంగా ఉన్న 220 లీటర్ల బెల్లం ఊటను, 10 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు.అనంతరం పట్టణంలోని బ్రాంది షాపులను, కల్లు దుకాణాలను తనిఖీ చేసి లైసెన్స్ దారులతో సమావేశం నిర్వహించి వారికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై మారుతి ప్రసాద్, నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సై ఎస్.ఎం.డి.జఫరుల్లా, సిబ్బంది డి.మధుసూధన్, ప్రసాద్, శ్వేతారాణి, రమీజా, అల్లాస్వామి,జయచంద్రుడు, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవు

**: ప్రభుత్వా నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి...**

**: ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్**

**ఆత్మకూరు అక్టోబర్ 11 ,ప్రభాతవార్త:**
పోలీసుల అనుమతులు లేకుండా అక్రమంగా టపాసులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ శనివారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకుంటున్న సందర్భంగా బాణసంచా విక్రయ దుకాణదారులు పోలీసుల అనుమతులు లేకుండా డివిజన్ పరిధిలో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు. ప్రమాదాలకు తావు లేకుండా సరైన భద్రత ప్రమాణాలు పాటిస్తూ షాపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు దీపావళి పండుగ సందర్భంగా ఫైర్ క్రకర్స్ షాపు నిర్వాహకులు ఎక్కువగా క్రాకర్స్ నిలువ ఉంచితే వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా



వ్యవహరిస్తారా లేదా అనే విషయమై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించడం జరుగుతుందని సూచించారు. జనసంచారం లేని ప్రదేశాలలో మాత్రమే నిర్వహించాలని తెలిపారు ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలను మాత్రమే టపాసులను నిల్వ ఉంచుకొని వ్యాపారాలు జరుపుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్నపిల్లలను టపాసుల విక్రయాల పనులకు వారిని వినియోగించుకోకూడదని సూచించారు ఎవరైనా వాటిని అతిక్రమించి చిన్నారులతో పనులు చేపిస్తే జైలు శిక్ష తప్పదని అన్నారు. ముఖ్యంగా అగ్నిమాపక శాఖ అధికారులతో ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. పోలీసుల నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నారని ప్రజలు పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని విజ్ఞప్తి చేశారు.దీపావళి పండుగ సందర్భంగా ముందస్తుగా పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిట్‌కాయిన్ పేరుతో.. మోసాలు

**– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**కర్నూలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**



బిట్‌కాయిన్, క్రిప్టో పెట్టుబడుల పేరుతో నకిలీ లింకులు పంపి మోసాలు చేస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో లేదా తెలియని నంబర్ల నుండి వచ్చే పెట్టుబడి లింకులు క్లిక్ చేయకూడదన్నారు. ఇలాంటి లింకులు తెరిస్తే వ్యక్తిగత డేటా దొంగిలించబడే అవకాశం ఉందని చెప్పారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సంబంధిత వెబ్సైట్ లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మేశ్వరస్వామికి కర్నూలు జడ్జి పూజలు

**– జడ్జి దంపతులకు శాలువ,పూలమాలలతో సన్మానం**

**వెల్దుర్తి, అక్టోబర్11, ప్రభాతవార్త**



జిల్లాలోని శైవక్షేత్రాలలో ఒకటైన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో శనివారం కర్నూలు ఎక్సైజ్ కోర్టు జడ్జి,డోన్ కోర్టు ఇంచార్జి జడ్జి ఎస్.అనిల్‌కుమార్, కర్నూలు మొబైల్‌కోర్టు జడ్జి ఎస్.అనూష దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి బ్రహ్మేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారిని ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు.ఆలయంలోని కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామికి జడ్జి కుటుంబసభ్యులతో కలిసి అభిషేకం,కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారిని శాలువ,పూలమాలలతో సన్మానించారు.తీర్థప్రసాదాలు వారికి అందించారు.ఆలయ విశిష్టత గురించి అర్చకులు వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ట్రైనీ ఎస్సై వి.విద్యశ్రీ,కోర్టు కానిస్టేబుల్ లక్ష్మణ్,హోంగార్డులు నాగరాజు,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పంతం నెగింంగచుకున్న తెలుగు తమ్ముళ్లు

**: శ్రీశైలం బోర్డు సభ్యురాలుగా జిల్లెల శ్రీదేవి**

**: పార్టి పుట్టినప్పుడి ఉన్న సీనియర్ కార్యకర్త బార్యకు పదవి**

**నంద్యాల,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల నియోజక వర్గంలో తెలు గు తమ్ముల్లు ఎట్టకేలకు తమపంతము నెగ్గించుకున్నారు. పార్టిపుట్టినప్పటి నుండి కష్టపడుతున్న సీనియర్ కార్యకర్త జిల్లెల శ్రీరాములు సతీమణి శ్రీదేవికి ఎట్టకేలకు శ్రీశైలం బోర్డు సభ్యురాలు ఎంపిక చేయించారు. వివరాలలోకి వెల్లితే ఇటీవల శ్రీశైలం దేవస్థానము కమిటి ఎంపిక తెలుగు తమ్ముళ్లకు అన్యాయం జరిగిందిన ప్రతి కార్యకర్త అదిష్టానము పిర్యాదు చేశారు.2024 సాదారణ ఎన్నికలలోతెలుగు దేశం పార్టి ఓటమి కోసం పని చేసిన సిందూశ్రీకి శ్రీశైలం బోర్డు మెంబరుగా పదవి కట్టా బమెట్టారని జిల్లా వ్యాప్తంగా చర్చ సాగింది. అమె ఒక మంత్రికి సమీప బందువని మరోక మంత్రి డబ్బులు తీసుకుని పదవి ఇప్పించారిన నానా విదాలుగా సోషలల్‌కొన్ని పత్రిల్లోత కూడా ప్రదానగా ప్రచురించారు. దీనితో తెలుగు తమ్ముళుల దీనిని అదిష్టానము దృష్టికి తీసుకుని వెళ్లారు. అయితే సిందూశ్రీకి పదవి ఇచ్చారని ప్రకటన చేశారు కాని నిన్నటి వరకు ఎలాంటి జీఓ రాలేదు. అదే జిల్లెల శ్రీదేకి కలిసి వచ్చింది. పార్టి అదిష్టానము కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడము ఇష్టము లేక జీఎను విడుదల చేస్తు అందులో జిల్లె శ్రీదేవి పేరును కమిటిలో పొందుపరచారు. దీనితో తెలుగు తమ్ముళ్లు పండగ చేసుకున్నారు.అదే కాకుండా జిల్లెల శ్రీదేవి భర్త పార్టి పుట్టినప్పటి నుండి పార్టిలో కొనసాగుతున్నారు. ఇన్ని రోజులకు అయన సీనియార్టిని గుర్తించి అయన సతీమణికి శ్రీశైలం బోర్డులో స్థానము కల్పించింది.మొత్తం మీద నంద్యాల తెలుగుతమ్ముల్లు తమ పంచాని నెగ్గించుకున్నారని చెప్పక తప్పదు.

## దీపావళికి టపాసులు అమ్మాలంటే అనుమతి తీసుకోవాలి

**– సిఐ రమేష్‌బాబు**

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 11, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో ఉన్న టపాసులు అమ్మేవారు ప్రతిఒక్కరు పోలీస్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని అనుమతులు ఉన్నవారే టపాసులు అమ్మాలని అనుమతి లేనివారు టపాసులు అమ్మడానికి అనుమతి లేదని ఏవరైనా అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

